సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మంగళవారం
28 మే 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల

ఒకటే ఆలోచన ప్రజాసేవ చేయాలి.. ప్రజల కోసం శ్రమించాలి.. వారి కష్టసుఖాలలో తోడుగా ఉండాలి.. ఆ ఆలోచన అతన్ని పాదయాత్ర నుంచి రాజకీయ సేవ వరకు నడిపించాయి. దశాబ్ద కాలంగా ఎక్కడా రాజీపడకుండా జనం కోసం నేనున్నాను అంటూ నమ్ముకున్న వారికి వెన్నుదన్నుగా ఉండి వారి శ్రేయస్సుకు కృషి చేశారు. రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు.. ఆ ప్రాంతంలో ఉద్దండులు రాజకీయాల్లో ఉన్నప్పటికీ ప్రజలు మాత్రం ఆ నాయకుడి వెంటే నడుస్తున్నారు. ప్రజల మన్ననలు పొందిన ఆ నాయకుడు మరోసారి పర్చూరు గడ్డపై పసుపు జెండాను ఎగరవేస్తూ మూడోసారి అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం వైపు దూసుకువెళుతున్నారు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు...





# పర్చూరు కోటపై.. పసుపు జెండాతో ఏలూరి

- హ్యాట్రిక్ దిశగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
- అనునిత్యం ప్రజలతో మమేకం.. ప్రజా సేవే లక్ష్యం
- ఏలూరి రాజకీయ చాణిక్యతతో విపక్షం విలవిల
- రాజకీయ సేవలో ప్రశాంతంగా పర్చూరు
- రాజకీయ ఉద్దండులు సైతం ఏలూరి ధాటికి వెనకడుగు
- తెదేపా కంచుకోటగా పర్చూరును మార్చిన ఏలూరి
- చంద్రబాబు మెచ్చిన నేతగా సాంబశివరావు
- మరోసారి ఏలూరి వశం కానున్న పర్చూరు

సూర్యప్రతినిధి, ఒంగోలు

పర్చూరు గడ్డపై ఏలూరు ఆధ్వర్యంలో మరోసారి పసుపుజెండా ఎగరనుంది. ఇందుకు నిదర్శనం ప్రజలంతా ఏకం కావడం, భారీగా ఓటింగ్ నమోదు కావడంతో ఎమ్మెల్యే ఏలూరి గెలుపు నల్లేరుపై నడకగా మారింది. దీంతో హ్యాట్రిక్ విజయాన్ని సాంబశివరావుకు ప్రజలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రజలే ప్రాణంగా కార్యకర్తలే ఊపిరిగా... అభివృద్ధి ఆయుధంగా... ఆకుపచ్చ పర్చూరు ఆధునిక పర్చూరే లక్ష్యంగా... సాంబన్న వేసిన అడుగులే ఆయనకు ప్రజల నుంచి రక్షణగా నిలిచాయి. అనునిత్యం ప్రజలతో మమేకమవుతూ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలే తన శ్వాసగా.. ప్రజాక్షేమం కోసం సాంబన్న చేసిన కృషి వెలకట్టలేనిది. 70 ఏళ్ల స్వాతంత్ర్య పాలనలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపించి ప్రజల మెచ్చిన నాయకుడిగా చెరగని ముద్ర వేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపి వారికి అండగా అన్నగా నిలిచారు. సంక్షేమ సారధిగా అభివృద్ధి వారధిగా సాంబన్న సరికొత్త రికార్డు సృష్టించి పర్చూరు అభివృద్ధి చరిత్రను సంపాదించిన దానిలో కొంత ప్రజాసేవ కోసం ఖర్చు చేస్తూ ప్రజలకు

మిగతా 3లో

# లెక్కింపు పారదర్శకంగా జరగాలి

## ఓట్ల లెక్కింపుపై పూర్తి అవగాహన పెంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం





ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఓట్ల లెక్కింపు విధానంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం ద్వారానే ఈ ప్రక్రియను ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించగలుగుతామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది ఈ విషయాల్లో అవగాహన పెంచుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ఏ.ఆర్.ఓలు, సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లు, అసిస్టెంట్లకు సోమవారం ప్రకాశం భవనంలోని స్పందన హాల్లో రెండు విడతలుగా నిర్వహించిన శిక్షణలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఏయే అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది, లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా ఏ విధంగా నిర్వహించాల్సి ఉంటుందనే విషయాలపై అధికారులకు, సిబ్బందికి ఆయన అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు అత్యంత కీలకమని, ఈ విషయంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్లను ఏ విధంగా ఓపెన్ చేయాలో, నిర్దిష్టంగా ఒక అభ్యర్థికి ఓటరు టిక్ పెట్టడంలో అస్పష్టతను ఏ విధంగా నిర్ధారించి వాటిని చెల్లని ఓట్లుగా పరిగణించాలో, ఓటరు పరోక్షంగా తన గుర్తింపును ఏ విధంగా వెల్లడించే అవకాశం ఉన్నదో, ఆయా విషయాలను ఏజెంట్ల దృష్టికి ఏ విధంగా తీసుకు వెళ్లాలో కలెక్టర్ ఈ సందర్భంగా వివరించారు. ఇలాంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించడానికే ఈ శిక్షణ కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. ఓటింగ్ ప్రక్రియను

మిగతా 3లో



# ఎన్నికలు ముగిశాయి.. ఇక మీతో పనేంటి?!

- ఒంగోలు ప్రజలను వదిలేసిన ఎమ్మెల్యే బాలినేని
- పట్టించుకోని నగరపాలకసంస్థ పాలక మండలి, యంత్రాంగం
- నగరంలో దాహం కేకలు, పడకేసిన పారిశుద్ధ్యం
- సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీరు ఉన్నా సరఫరాలో విఫలం
- శివారు ప్రాంతాల్లో గుక్కెడు నీటి కోసం రోడ్డెక్కుతున్న మహిళలు
- ఎమ్మెల్యే బాలినేని అందుబాటులో లేకపోవడంతో నగర ప్రజలు ఆగ్రహం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికలు అయిపోయాయి... ఓట్లు వేశారు... ఇక మీతో మాకు పనేంటి అన్న చందంగా ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి తీరు ఉంది. ఈనెల 13న సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత అభ్యర్థులు విశ్రాంతిలోకి వెళ్లారు. జూన్ 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలో గెలుపు కోసం అభ్యర్థులు ఎవ్వరి స్థాయిలో వారు ప్రచారాలు చేశారు. మేమున్నామంటూ భరోసాను ఇచ్చారు. జనంకు పొర్లు పొర్లు దండాలు పెట్టిన అభ్యర్థులు ఇప్పుడు బూలెట్‌కు కూడా అందని దూరంగా వెళ్లిపోవడంతో ప్రజలు కొంత అసహనానికి లోనైతున్నారు.

### ఒంగోలులో దాహం కేకలు

ఒంగోలు నగర శివారు కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. గుక్కెడు నీటి కోసం ఎన్నో అగచాట్లు పడుతున్నారు. ఇటీవల కాలంలోనే కొప్పోలు ప్రాంత ప్రజలు

మిగతా 3లో

## నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ: డాక్టర్ పి సి సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆధునిక భారత నిర్మాణా నికి పటిష్టమైన పునాదులు వేశారు దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ. పంచవర్ష ప్రణాళికలు రూపొం దించి, దేశ అభివృద్ధికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. ప్రపంచ శాంతికి పంచశీలను ప్రతిపాదిం చారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఆయన అహర్నిశలు కృషి చేశారు. సోషలిస్టు తరహా సమాజాన్ని నెలకొల్పాలని ఆయన కలలు కన్నారని విద్యార్థులకు తెలియజేశారు ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్. పి సి సాయిబాబు. జవహర్లాల్ నెహ్రూ 60వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక శాఖ గ్రంథాలయ ంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రంథాలయాధికారి ఏ.శివాజీ గణేషన్, నరసింహారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి



నగరం, మేజర్‌న్యూస్: పాఠశాలలు ప్రారంభించే సమ యంలో ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యా ర్థులకు మంచి రుచికరమైన భోజనం అందిం చాలని జిల్లా డిప్యూటీ విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన నగరంలో మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా తీసికోవాల్సిన జాగ్రత్తలు, సూచన లను ఆయన అందజేశారు. చిన్నా రులకు అతివేడి, అతి చలువ పదార్థాలు అందించ రాదని, గోరువెచ్చని ఆహార పదార్థాలను మాత్రమే వడ్డిం చాలన్నారు. వంట చేసే సమయంలో శుభ్రత పాటించాలని, పాఠశాలలోనే వంట చేయాలని, ఆ వంటగదిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో ఎంఇఓ కె. హరిబాబు, మండలంలోని ఆయా పాఠశాలల్లో మధ్యా హ్న భోజన తయారీ సిబ్బంది, విద్యాశాఖలో పనిచేసే ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన 1636 సర్వీస్ ఓట్లు



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కలెక్టరేట్ నందు గల కె.ఝూన్సీ లక్ష్మి, జిల్లా పోస్టల్ ఓటింగ్ పార్లమెంట్ స్పెషల్ ఆఫీసర్ ఛాంబర్‌లో పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సోమవారం వచ్చిన 163 ఒంగోలు పార్లమెంట్ సంబంధించిన సర్వీస్ ఓట్లు వచ్చాయి. వచ్చిన సర్వీస్ ఓట్లును రాజకీయ పార్టీల ప్రతినిధులకు చూపించి ఎన్ని వచ్చినయో లెక్కించి పోస్టల్ బ్యాలెట్ బాక్సలో వెయ్యటం జరిగింది. మొత్తం 6693 గాను 27వ తేది సోమవారం నాటికి మొత్తం1636 ఓట్లు వచ్చాయి. ఈ ప్రక్రియ జూన్ 4 తేది ఉదయం 8 వరకు రోజు వారిగా వచ్చిన సర్వీస్ ఓట్లను భద్రపా రుస్తారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నుండి దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్, కాంగ్రెస్ రసూల్, కె.రమణారెడ్డి, యత్తపు కొండారెడ్డి, కెవి మోహన్ గౌడ్, శ్రీకాంత్ ఇండిపెండెంట్, పిరమిడ్ పార్టీ సూర్య, సిహెచ్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిపై కేసులు నమోదు







బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై కేసులు నమోదు చెయ్యడం జరిగిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మే 26 న ఆదివారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల పరి ధిలోని పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న 266 మం దిని అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమో దుచేసి, కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సమీపిస్తున్న తరుణంలో జిల్లాలో ఎక్కడ, ఎటువంటి అవాంచనీయ ఘటనలు, ఘర్షణలు, వివాదాలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుంటు న్నామన్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలలో పికెట్ లను నిర్వహిస్తూ, కార్డన్ అండ్ సెర్చ్ లు నిర్వహి స్తున్నామని, రౌడీలు, గతంలో నేరాలకు, ఘర్షణలకు పాల్పడిన వారిపై నిరంతరం నిఘా ఉంచామని, వారిని బైండోవర్ కూడా చెయ్యడం జరిగిందన్నారు. ఎవరైనా నేరస్థులు, అనుమానితులు, నేరాలకు పాల్పడడానికి అవకాశం వున్నవారికోసం జిల్లాలోని లాడ్జిలు, హోటల్ లు, రిసార్ట్ లను తనిఖీ చేస్తున్నామని తెలిపారు. బహి రంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ సామాన్య ప్రజలకు, మహిళలకు అసౌకర్యం కలిగిస్తున్న వారి పై ఆదివారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఒక్క రోజే 266 మంది పై కేసులు నమోదు చెయ్యడం జరిగిం దన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారు వివాదా లు, ఘర్షణలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉంటుంది కనుక, ఎన్నికల కౌంటి ంగ్ ప్రక్రియ సమీపిస్తున్న తరుణంలో శాంతిభద్ర తలను పరిరక్షించేందుకు ముందస్తు చర్యలలో భాగం గా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లా లో ఎక్కడ, ఎవ్వరు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదని, ఎవరైనా సేవిస్తే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ఘనంగా కందుకూరి వీరేశలింగం వర్ధంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహిళాభ్యుదయమే జీవిత లక్ష్యంగా పాటుపడిన వారిలో కందుకూరి వీరేశలింగం ప్రముఖులని ప్రజాకవి, వైద్యవిద్వాన్ డాక్టర్ శ్రీనివాసుల శ్రీని వాస్ పేర్కొన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో జరిగిన కందుకూరి 105 వ వర్ధంతి సభకు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.మహిళా విద్య కోసం కందుకూరి పాఠశాలలు నిర్మించారన్నారు.వితంతు పునర్వివాహాలు జరిపించి కొత్త వెలుగులు ప్రసాదించారన్నారు.సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ రాజశేఖర చరిత్రము అనే తొలి తెలుగు నవలను రచించిన ఘనత కందుకూరి వారిదేనని కొనియాడారు.సామాజిక రుగ్మతలను రూపుమా ంటానికి బ్రహ్మ సమాజం, హితకారిణీ సమాజాలతోపాటు వివేక వర్ధిని,హాస్య సంజీవని వంటి పత్రికలను కూడా నెలకొ ల్పారన్నారు.మర్రి మాల్యాద్రి రావుమాట్లాడుతూ కందుకూరి 150 గ్రంథాలురచించారన్నారు. తన యావదాస్తిని మహి ళాభ్యుదయం కోసం వెచ్చించిన త్యాగమూర్తి కందుకూరి అని శ్లాఘించారు.ఆదం షఫీ మాట్లాడుతూ షేక్స్పియర్ రచిం చిన కామెడీ ఆఫ్ ఎర్రర్స్ అనే నాటకాన్ని చమత్కార రత్నావళి అనేపేర తొలి తెలుగు నాటకాన్ని రచించిప్ర దర్శిం చార న్నారు. ఆ కారణంగా కందుకూరి జయంతి అయిన ఏప్రిల్ 16వ తేదీ తెలుగు నాటక రంగ దినోత్సవంగా ప్రకటి ంచ బడిం దన్నారు. ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాస రావు బొడ్డు పల్లి శ్రీరామ చంద్ర మూర్తి తదితరులు కందుకూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## 200 రోజులు పనులు కల్పించాలి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు 2 వందల రోజులు పనులు చూపించాలని రోజుకు రూ 600 లు వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం భట్టిప్రోలు మండల కార్యదర్శి ఎం సత్యనారాయణ డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం మండలంలోని అద్దేపల్లి లో జరుగుచున్న ఉపాధి పనుల ప్రదేశాలను ఆయన పరిశీలించారు. కార్మికులను వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అద్దేపల్లి లో ఒక్కో గ్రూపుకు రెండు వారాలు మించి పని చూపించడం లేదని కొన్ని గ్రూపులకైతే ఒక వారం మాత్రమే పని చూపించినట్లు కూలీలు తెలిపినట్లు ఆయన తెలియజేశారు.ఎండలు పెరుగుతున్నందున పని ప్రదేశాలలో మంచినీరు,మజ్జిగ,హెల్త్ కిట్టులను అందుబాటులో ఉంచాల్సిందిగా ఆయన కోరారు.ఈయన వెంట ఎస్ ఎఫ్ ఐ బాపట్ల జిల్లా కమిటీ అధ్యక్షులు పి మనోజ్ తదితరులు ఉన్నారు.

# పురుషులు మహిళలు ఆరోగ్యం కొరకు వ్యాయామం తప్పనిసరి



రేపల్లె, మేజర్‌న్యూస్: పురుషులతోపాటు మహిళలు కూడా ప్రతి దినం నడక తో పాటు వివిధ భంగిమలలో వ్యాయా మం తప్పనిసరిగా పాటిస్తే శరీరం బలపడి దృఢంగా, చురుకుగా తయారవుతుందని తద్వారా ఆరోగ్యం మెరుగుప డుతుందని మారథాన్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం రేపల్లె మండలం పేటేరు గ్రామంలో ప్రజల ఆరోగ్యంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య నమస్కారాలతో పాటు యోగ ఆసనాలు క్ర మం తప్ప కుండా పాటించాలన్నారు, మితాహారం, నిద్ర, ప్రశాం తత, ను ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు, జూన్ 21వ తేదీ న రేపల్లె సెంటర్లో ప్రపంచ యోగా దినోత్సవం పురస్క రించు కొని ఉచిత యోగ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు యా ర్లగడ్డ వివరించారు. ఈ సందర్భంగా యోగా ప్రదర్శన గోడపత్రి కలను విడుదల చేశారు. అనంతరం భద్రాచలం సీతాదేవి రాముల వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను మరియు ప్రసాదాలను విచ్చేసిన అతిథులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది కేసన రామ స్వామి, ఎస్పీ శరత్ బాబు, పేటేరు వైఎస్సార్ పార్టీ ఇంచార్జి కనపర్తి రవి కిరణ్, స్టీల్ ప్లాంట్ ఇంజనీర్ రామకృష్ణ, రేపల్లె పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి నారాయణమూర్తి, ప్రము ఖ వైద్య సలహా నిపుణులు ఆ రణి మధుసూదన్ రావు గుప్తా,( మధు), ప్రముఖ గాయకులు నటరాజ్, అమర్నాథ్, కేసన కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కాలనీ వాసులకు వాటర్ ట్యాంకర్ ద్వారా మంచినీళ్లు అందించిన అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలం లోని గుళ్ల పల్లి గ్రామం ఎస్టి కాలనీలో గత ఐదు రోజుల నుండి పైప్ లైన్ ద్వారా పంచాయతీ వాటర్ రాకపోవడం తో ఎస్టి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. నాలుగు కిలో మీటర్లు నడుచుకుంటూ గ్రామంలోకి ఇచ్చి వాటర్ తీసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామ సర్పం చ్ పంచాయతీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లగా పైప్ లైన్ దెబ్బతింది బాగు చేసినప్పుడు నీళ్లు వస్తాయిలే అం టూ నిర్లక్ష్య సమాధానం చెప్పారని కాల నీవాసులు అంటున్నారు. గ్రామ టిడిపి నాయకులు, బాపట్ల పార్లమెంట్ తెలు గు యువత అధ్యక్షు లు ఉప్పాల సాం బశివరావు ఎమ్మెల్యే అనగాని సత్యప్ర సాద్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి సోమవారం వాటర్ ట్యాంకర్ పంపి కాలనీవాసులకు నీటి కొరత లేకుండా చేశారు. మంచినీళ్లు రాక ఇబ్బంది పడుతున్న మా బాధను చూసి వాటర్ ట్యాంకర్ పంపిన ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ కు రుణపడి ఉంటామని కాలనీవాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కాటూరి నాగేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు బట్టు సుధాకర్, వంగర శ్రీనివాస్ చక్రవర్తి, తాత సీతయ్య, మోర్ల సీతారామయ్య గౌడ్, మొన్న, షేక్ బాజ తదితరులు పాల్గొన్నారు.





# పర్చూరు కోటపై.. పసుపు జెండాతో ఏలూరి

**మొదటి పేజీ తరువాయి** వైద్యసేవలు అందించడంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. ప్రత్యర్థులు సైతం ఔరా అని మెచ్చుకునేలా తన సేవా కార్యక్రమాలను రాజకీయాలకతీతంగా నిరంతరం కొనసాగిస్తూ సేవాతత్పరుడిగా నిలుస్తున్నారు.

**ప్రశాంతమైన పర్చూరుకు ఏలూరి నాంది**

పర్చూరు నియోజకవర్గంలోని ప్రజలు ప్రశాంత వాతరణంలో తమ జీవన సాగేలా ప్రజాప్రతినిధిగా ఏలూరి సాంబశివరావు తీసుకున్న నిర్ణయాలు అందరి మన్ననలు పొందేలా చేస్తున్నాయి. ఒక వైపు పార్టీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు అనునిత్యం కార్యకర్తలను కాపాడుకుంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడిగా, పర్చూరు ఎమ్మెల్యేగా తన కర్తవ్యాలను అకుంఠిత దీక్షతో పూర్తి చేశారు. హింసకు తావు లేకుండా ప్రశాంతమైన ఆకుపచ్చ పర్చూరు ఆధునిక పర్చూరే లక్ష్యంగా తన సౌమ్యాన్ని ప్రదర్శించి పర్చూరులో స్నేహభావాన్ని పెంపొందించారు. ఎన్నికల వరకే రాజకీయమని తరువాత అంతా సోదరులమని భావన కల్పించి అభివృద్ధి వైపు నడిపించారు.

**ఏలూరి వెంట కదిలిన ప్రజలు**

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతిపక్షంలోనూ ఎమ్మెల్యే ప్రజల కోసం పార్టీ కోసం పని చేసిన విధానం కార్యకర్తలను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతూ ప్రభుత్వంపై పోరాడిన తీరుతో ప్రజలంతా ఏలూరి వెంట కదంతొక్కారు. రాజకీయాలకతీతంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలంతా ఏలూరికి



బ్రహ్మరథం పట్టారు. ఎక్కడికెళ్లినా ఆయన వెంట జనం కదిలిన తీరు వైసీపీ నేతలంతా ఏలూరికి మద్దతు తెలిపిన విధానం రాష్ట్ర చరిత్రలోనే ఓ నూతన అధ్యాయం. గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఏలూరి పనిచేసిన కాలంలో ఆయన చేసిన అభివృద్ధి సేవా కార్యక్రమాలు ఏలూరిని ప్రజా నాయకుడిగా నిలుపుతున్నాయి.

**పార్టీకి నమ్మిన బంటుగా...**

తనపై నమ్మకంతో... అప్పగించిన తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ పగ్గాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎమ్మెల్యేగా ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు నాయుడుకి అండగా నిలిచిన ప్రజల మదిలో నిలిచిపోయింది. అసెంబ్లీలో ప్రభుత్వంపై పోరాడిన తీరు చంద్రబాబునాయడుకు అనుక్షణం వెన్నుదన్నుగా నిలుస్తూ పార్టీ క్యాడర్‌లో, నాయకుల్లో ఒక భరోసా నింపారు. యువనేత నారా లోకేష్ చేపట్టిన యువ గళం, అధినేత ప్రజాగళం, రా.. కదలిరా వంటి కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సాంబశివరావు తన చాణిక్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలో చంద్రబాబు మెచ్చిన కొద్ది మంది నాయకుల్లో ఈయన ఒకరు.

**ప్రజల మెచ్చిన నాయకుడు ఏలూరి**

అభివృద్ధి సంక్షేమం, ఆప్యాయత అనురాగం.. ప్రజలు కష్టాల్లో ఉంటే క్షణం ఆగని నైజం... ప్రజల మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గుర్తింపు పొందారు. ఎమ్మెల్యేగా ఆయన చేసిన అభివృద్ధి, ఆయన చేసిన ప్రజాసేవ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రత్యేక వ్యవస్థను రూపొందించి ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషికి అరుదైన గౌరవం దక్కింది. ప్రతిపక్షం ఎమ్మెల్యేగా ఉన్న ఏలూరికి ఉత్తమ జాతీయ యువ ఎమ్మెల్యే అవార్డు అందుకొని సరికొత్త చరిత్ర సృష్టించారు. నియోజకవర్గ ప్రజలతో అనునిత్యం మమేకమవుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఏలూరి విశేష కృషి చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారితమైన పర్చూరు నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా సాంబన్న విశేష కృషి చేశారు. అన్నదాతలకు అనునిత్యం అండగా ఉంటూ వారి సంక్షేమం అభివృద్ధి కోసం నిత్యం పాటుపడేవారు. వ్యవసాయ పట్టభద్రుడైన సాంబశివరావు అన్నదాతలకు అనేక సూచనలు సలహాలు ఇస్తూ... వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తూ అత్యాధునిక పద్ధతులను రైతులకు పరిచయం చేస్తూ ముందుకు సాగారు. ఇటు ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేశారు. చిన్నగంజాం మండల ప్రజల చిరకాల స్వప్నం ఎన్టీఆర్ వారధి నిర్మించి... అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆగం ట్యాంకు నిర్మాణం చేసి సురక్షిత నీరు అందించి ప్రజలకు కొండంత అండగా నిలిచారు. అనేక గ్రామాలలో డ్రైన్లు సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి...వందల సంఖ్యలో చెక్ డాములు, బ్రిడ్జిలు రవాణా వ్యవస్థను మెరుగుపరిచారు. వేలాది కోట్ల రూపాయలతో ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆయన గెలుపునకు రాచబాటను వేసి పర్చూరుకు రారాజుగా నిలుపుతున్నాయి.

# ఎన్నికలు ముగిశాయి.. ఇక మీతో పనేంటి?!

**మొదటి పేజీ తరువాయి** నీటి కోసం రోడ్డెక్కారు. మున్సిపల్ వాటర్ రావడం లేదంటూ రోడ్డుపై బైటాయించి ఆందోళనకు దిగారు. అక్కడకు చేరుకున్న మున్సిపల్ అధికారులు ఉపశమనం మాటలే తప్పా సమస్యలకు పరిష్కారం చూపడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసిన పరిస్థితి. ఇలాంటి పరిస్థితి నగర చుట్టు శివారు ప్రాంతాల్లో ఉంది.

**బాలినేని ఎక్కడా...?**

పోలింగ్ తర్వాత ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ వెళ్లిపోయారు. అప్పటి నుండి ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఎవ్వరైనా కలవాలంటే హైదరాబాద్‌కి వెళ్లాల్సిందే. దీంతో నగర సమస్యలను పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. ప్రస్తుతం త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉంది. పారిశుధ్యం పడికేసింది. అవగాహన లేని కమిషనర్, పర్మినెంట్ మున్సిపల్ ఇంజ నీర్ లేకపోవడంతో నగర సమస్యలు రోజు రోజుకు జఠిలం అవుతున్నారు.

**నిద్రమత్తులో పాలకమండలి**

ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన నగర పాలక సంస్థ పాలక మండలి నిద్ర పోతుంది. ఎన్నికల హడాహుడి అయి పోయినప్పటికీ మేయర్ గంగాడ సుజాత దానిలో నుండి బయటికి రాలేపోతోంది. ఓ పక్క శివారు ప్రాంతాలైనా కొప్పోలు, శ్రీనగర్, శ్రీరామ్



కాలనీలతో పాటు పలు కాలనీల మహిళలు మంచి నీళ్ళ కోసం రోడ్డెక్కుతున్నారు. ఇంత జరుగుతున్నా ఆయా డివిజన్ కార్పొరేటర్ ఎక్కడా...? ఏమి చేస్తున్నారు....? ప్రజల ఓట్లతో కార్పొరేటర్ అయిన వ్యక్తి ప్రజల రోడ్లపైకి వస్తుంటే ఏం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అవగాహన లేని కమిషనర్‌తో..**

ఎన్నికల ముందు నగర కమిషనర్‌గా విధుల్లోకి వచ్చిన ఆయనకు నగరంపై పట్టులేకపోవడంతో క్రిందస్థాయి ఉద్యో గులు ఆడితే ఆట పాడితే పాట అన్న చందంగా మారింది. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో సాగర్ జలాలు సంవృద్ధిగా ఉన్నాయి. ప్రస్తుతం కూడా రామతీర్థం నుండి సాగర్ జలాలు వస్తున్నాయి. కాని నగరంలో నీటి సరఫరా అందించే విషయంలో నగర పాలక సంస్థ విఫలం చెందింది. మూడు రోజులకు ఒక సారి అందించే నీళ్ళు పలు కాలనీల్లో 5, 6 రోజులకు ఒకసారి నీటి సరఫరా జరు గుతుంది. శివారు కాలనీల్లో ట్యాంకర్ల తో నీళ్లు తోడుకునే పరిస్థితి. ఇవన్నీ మున్సిపల్ యంత్రాంగం దృష్టిలో ఉన్నప్పటికీ పట్టి పట్టనట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

**మీకు ఓట్లు వేసింది ఇందుకా...?**

మీకు ఓట్లు వేసింది ఇందుకా....? అని నగర ప్రజలు వైసిపి అభ్యర్థి బాలినేని శ్రీనివాసరెడ్డిపై విరుచుకుపడు తున్నారు. ఎన్నికల సమయంలో పార్లు దండాలు పెట్టి ఇప్పుడు ముఖం చాటేయ్యడం నాయుకుడి లక్షణం కాదని హితవుపలుకుతున్నారు. ప్రస్తుతం నగరంలో సమస్యలు జఠిలం అవుతు న్నాయి. త్రాగు నీటితో పాటు పారిశుద్ధ్యం పడకేసింది. మున్సిపల్ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే బాలినేని అందుబాటులో లేరు. ఎన్నికల ముందు హడాహుడి చేసి, ఇంటింటా పర్యటించి పార్లు దండాలు పెట్టిన ఎమ్మెల్యే బాలినేని ప్రజలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మా సమస్యలను పట్టించుకునే నాథుడే లేడా...? అని మండిపడుతున్నారు.

## లెక్కింపు పారదర్శకంగా జరగాలి



**మొదటి పేజీ తరువాయి** విజయవంతంగా అధికార యంత్రాంగం పూర్తి చేసిందని, కౌంటింగ్ కార్యక్రమాన్ని కూడా అదే విధంగా నిర్వహించి ఈ మొత్తం ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చెంచు ప్రసాద్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి మేజర్‌న్యూస్: కొరిసపాడు జడ్పిటిసి మాజీ సభ్యుడు బాచిన చెంచు ప్రసాదను అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం పరామర్శించారు. హైదరాబాద్ లోని సన్ షైన్ ఆస్పత్రిలో మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న ఆయనను కలిసి ఆరోగ్య విషయమై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఓట్ల లెక్కింపు సజావుగా సాగేలా ఏర్పాట్లు

- ఎన్నికల నిబంధనలను అభ్యర్థులు తప్పక పాటించాలి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా





బాపట్ల, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులతో సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసిఐ నిబంధనలు, మార్గదర్శకాలను అభ్యర్థులు తప్పనిసరిగా అనుసరించాల్సి ఉందని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజున అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూములను తెరుస్తామన్నారు. ఉదయం 8 గంటల కల్లా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు 12కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ కొరకు మరో రెండు కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు. ఒకవైపు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు, మరోవైపు ఈవీఎం యంత్రాల లెక్కింపు జరుగనుందన్నారు. ఒక్కొక్క టేబుల్‌కి ఒక ఏజెంట్‌ను నియమించుకునే అవకాశం అభ్యర్థులకు ఉందన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లో అనుమతిలేదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 100 మీటర్ల దూరంలో మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. లెక్కింపు చివరి దశలో ర్యాండమ్‌గా ఎంపిక చేసిన ఐదు వివి ప్యాట్స్ యంత్రాలను తెరిచి అందులోని ఓట్ల స్లిప్పులను లెక్కిస్తామని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి వచ్చే ఏజెంట్లు విధిగా ఫామ్-18, గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ రెండింటిలో ఏవి లేకపోయినా బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోకి అనుమతి లేదన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో గోప్యత తప్పనిసరిగా పాటించాలన్నారు. అభ్యర్థులు, వారి ఏజెంట్లు మందస్తుగా ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూములను పరిశీలించవచ్చన్నారు. ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని, ఇతరులు ప్రవేశించకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. వాహనాలను ప్రవేశద్వారానికి 100 మీటర్ల దూరంలోనే నిలిపి వేస్తామన్నారు. వాహనాల కొరకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల ప్రవేశ ద్వారం వద్దనే ప్రతి ఒక్కరిని పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేస్తారన్నారు. మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచెస్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ కేంద్రంలోనికి ప్రవేశించే ద్వారం వద్ద రెండవ దశ తనిఖీ ఉంటుందన్నారు. అధికారులు, అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు వెళ్లడానికి వేరువేరుగా ప్రవేశ మార్గాలను ఏర్పాటు చేశామన్నారు. ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఏజెంట్లు బయటకి వెళ్లరాదని ఎస్పీ తెలిపారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు సంయమనంతో వ్యవహరించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలవద్ద ఘర్షణలకు పాల్పడినా, ఇతర పార్టీ అభ్యర్థులను, ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేంద్ర బలగాలతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. కౌంటిం గ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా అభ్య ర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్వోలు, ఏఆ ర్వోలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మార్పు



దర్శి, మేజర్‌న్యూస్: దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సోమవారం దర్శి మండలంలోని చామంతిపూడి అంబేద్కర్ కాలనీలో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను అందరిని బడిలో చేర్పించాలని సమాజంలో గౌరవం రావాలంటే ప్రతి ఒక్కరూ చదువుకొని గొప్పవారు అవ్వాలని ప్రతి ఒక్కరు చదువుకుంటే జ్ఞానం పెరుగుతుందని సంస్కారం వస్తుంది విలువలతో కూడిన జీవనం కొనసాగించవచ్చు ఆరోగ్యము పరిశుభ్రత సమాజంలో గౌరవప్రదమైన జీవితం జీవించవచ్చు అని తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడా నికి వారితో మాట్లాడటం జరిగింది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే ప్రతి విద్యార్థిని ప్రభుత్వం నిర్వహించిన పోటీలలో పాల్గొని తన ప్రతిభను చాటుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యా ర్థులు ఉన్నత శిఖరాలకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసం స్థలలో 25శాతం రిజర్వేషన్ అందిపుచ్చుకోవాలని ఆమె ఈ సందర్భ ంగా కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, వాలంటీర్ పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ జయంతి

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉదయం 11 గంటలకి దర్శి టిడిపి కార్యాలయం నందు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు టిడిపి నేతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పిస్తారు. అనంతరం పులిహోర పంపిణీ కార్యక్రమం జరుగునని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమలలో టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త కడియాల లలిత్ సాగర్, నారపుశెట్టి పాపారావు పాల్గొంటారని తెలిపారు. టిడిపి నాయకులు, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా కోరారు.

## భగవద్గీత 18 అధ్యాయాలు అనార్ఘళంగా చదివిన చిన్నారి



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు శ్రీగణపతి సచ్చిదానంద స్వామి వారిచే 18 అధ్యాయాల భగవద్గీతను అనర్ఘళంగా ప్రవచించి స్వామివారి చేతుల మీదుగా చుండూరి నాగ వెంకట తనుశ్రీ, దోగుపర్తి రజినిలు గోల్డ్ మెడల్ పొందటం గర్వకారణం అని దేవస్థానం కమిటీ అధ్యక్షులు ప్రతి ముత్తు కుమరన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 మాసాల నుండి ప్రతివారం దేవస్థానం ప్రాంగణంలోని గీతా మందిరం వద్ద సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల ఎంజీహెచ్ కాలనీకి చెందిన చుండూరి రాజేష్ కుమార్ ఉషారాణిల కుమార్తె నాగ వెంకట తనుశ్రీ (8), పూర్వం వేటపాలెం గ్రామస్తులు దోగుపర్తి రాఘవేంద్రరావు సతీమణి రజనీకుమారిలు సద్గురు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి సమక్షంలో భగవద్గీత 18 అధ్యాయాలు అనర్ఘళంగా ప్రవచించినందుకు స్వామీజీ వీరిరువురకు గోల్డ్ మెడల్ బహూకరించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఇరువురిని సత్కరించుకు కొని వారిని పూర్తిగా తీసుకొని భగవద్గీత పారాయణంలో ప్రత్యేకత చాటుకోవాలని గోల్డ్ మెడల్ పొందాలని కార్యక్రమంలో పాల్గొన్న మహిళల పురుషులను ఉద్దేశించి మాట్లాడారు. స్వామీజీ చేతులమీదుగా గోల్డ్ మెడల్ సాధించిన చుండూరి నాగ వెంకట తనుశ్రీ తల్లిదండ్రులు చుండూరి వెంకట రాజేష్ కుమార్ ఉషారాణిలను, దోగుపర్తి రజిని, రాఘవేంద్రరావు దంపతులను దుశ్శాలువాలతో ముత్తు కుమరన్ పేరంటాల అమ్మడు దంపతులు, పలువురు వైశ్య ప్రముఖులు సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడూరి విద్యాసాగర్, పొన్నూరి రమేష్ కుమార్, కోలిశెట్టి కిరణ్, మాజేటి వెంకట సుబ్బారావు, తదితరులతో పాటు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడూరి విద్యాసాగర్ మాట్లాడుతూ త్వరలో చిన్నారులకు భగవద్గీత పారాయణం శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రాహుల్‌ను అభినందించిన రమేష్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో అనుకున్న లక్ష్యం సాధించాలనే పట్టుదల, తపన ఉంటే విజయం సాధించవచ్చని సివిల్ సర్వీస్ ర్యాంకర్ రాహుల్ నిరూపించారని పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు అన్నారు. ఇటీవల వెలువడిన సివిల్ సర్వీస్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో సివిల్ సర్వీస్ ఫలితాలలో 504వ ర్యాక్ సాధించిన వంగేపురపు రాహుల్‌ను గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ డైరెక్టర్ ఆర్.టి.సి కండక్టర్ అయిన రమేష్ బాబు కలసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సర్వీస్ ఫలితాలలో రాహుల్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కనిగిరి ప్రాంతాన్ని జాతీయస్థాయిలో నిలిపారని వారి ప్రతిభను కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు సివిల్ సర్వీస్ పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. రాహుల్ మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే సమాజానికి సేవ చేయాలన్న కోరికతోనే సివిల్స్‌ను ఎంచుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్లు నాగవేణి, ప్రియాంక పాల్గొన్నారు.

# వైభవంగా అంకాలమ్మతల్లి తిరునాళ్ల







ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఈదరలో గల అష్ట పద్మలాంబ తల్లి తిరునాళ్లను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మ వారిని వివిధ పూల రకాలతో అభిమానంగా అల కరించారు. ముందుగా పోతురాజు స్వామి వద్ద పూజలు నిర్వహించి అమ్మవారికి పొంగళ్ళు పెట్టి నైవేధ్యంగా సమర్పించుకున్నారు. వివిధ రకాలు పూలతో అమ్మవారిని అలకరించారు. దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు వచ్చి అమ్మ వారికి పూజలు నిర్వహించారు. దేవాలయంను తిరునాళ్ల మహొత్సవం సందర్భంగా శోభాయ మానంగా అలంకరించారు.

అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులుకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేశారు.

# ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వ తోడ్పాటు



అద్దంకి మేజర్‌న్యూస్: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం వివిధ రకాలుగా తోడ్పాటు అందిస్తుందని సమగ్ర శిక్ష జిల్లా సహిత విద్య సమన్వయకర్త మట్ట జోత్న్స అన్నారు.రాష్ట్ర సమగ్ర శిక్ష కార్యాలయం ఆదేశాలు ప్రకారం 18 సంవత్సరాల లోపు దివ్యాంగులైన బాల బాలికలను ఇంటింటి సర్వే ద్వారా గుర్తించే కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలో పర్యవేక్షించారు. పట్టణంలోని ఎన్.టి.ఆర్.కాలనీ, తిమ్మాయి పాలెం, వేలమూరిపాడు గ్రామాలలోని పిల్లల గృహాలను ఆమె సందర్శిం చారు. యన్.టి.ఆర్.కాలనీలో సర్వే ద్వారా క్రొత్తగా గుర్తించినటువంటి వినికిడి లోపం, బుద్ధిమాంద్యత, పుట్టుకతోనే పక్షవాతంతో బాధపడే పిల్లల గృహాలకువెళ్లి పరిశీలించారు. పిల్లల వ్యక్తిగత సమస్యల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.ఇటువంటి పిల్లల అభివృద్ధికి భవిత కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. వీరికి కేంద్రాలు ఒక వరంలాంటివని, థెరఫీలను తల్లిదండ్రులు తప్పకుండా వినియోగించు కోవాలని తెలియజేసారు. చిన్నవయసులోనే వీరిని గుర్తించి క్రమం తప్పకుండా వివిధ థెరఫీలతో శిక్షణ ఇచ్చినట్లైతే వీరు ఇతరుల సహాయం లేకుండా వారి పనులు వారే స్వంతంగా చేసుకొనుటకు వీలుంటుందన్నారు. ప్రభుత్వం ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల అభివృద్ధికి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తల్లిదండ్రులకు తెలియజేశారు. జూన్ 9 వరకు ఈ సర్వే జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వే చేస్తున్న ఐ.ఈ.ఆర్.టీ.ఉపాధ్యాయులు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు.

## ఎస్టి కాలనీలో కార్డెన్ సెర్చ్



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరు లోని ఎస్టీ కాలనీలో స్థానిక ఎస్సై వైవీ రమణయ్య ఆధ్వ ర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల జరిగిన నేపథ్యంలో కార్డెన్ సెర్చ్ చేయడం జరిగిందని ఎస్టీ కాలనీలో సరైన ధ్రువపత్రం లేని 18 మోటార్ సైకిల్ వాహనాలు సీజ్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలోని గ్రామాల్లో ఎవరైనా గొడవలు చేస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఏఎస్ఐ మోహన్ రావు, పోలీస్ సిబ్బంది రాములు, ఆదిరెడ్డి, బ్రహ్మనాయుడు, సుజాత పలువురు పాల్గొన్నారు.

## వంటవారికి అవగాహన



ఉలవపాడు, మేజర్ న్యూస్: కందుకూరు డిప్యూటీ ఎడ్యుకేష నల్ ఆఫీసర్ ఎం.వి.వి ప్రసాద్‌రావు ఆదే శాల మేరకు పాఠశా లల పునః ప్రారంభం దృష్టిలో పెట్టుకొని పాఠశాలల్లో పనిచేస్తున్న వంట వారికి వంట పనులపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎంఈఓ-2 పి.వి.రమణయ్య సోమవారం సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సలీం బాషా, సీఆర్పీలు, ట్రైనింగ్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన జీవన్‌కుమార్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె.జీవన్ కుమార్ వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. వరల్డ్ 1స్ట్ ఫెడరేషన్ కప్ నేషనల్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ ఈనెల 22 నుండి 24 వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో వివిధ కేటగిరిలో నిర్వహించారు. వీటిలో 45 ఇయర్స్ విభాగంలో మన రాష్ట్రం తరుపున పాల్గొని జావెలిన్ త్రో, హామర్ త్రోలో బంగారు పతకాలు సాధించాడు. జూలై నెలలో ఆస్ట్రేలియాలో జరిగే వరల్డ్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికై మన దేశం తరఫున పాల్గొంటారని సోమవారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ జీవన్ కుమార్ పిడిగా పనిచేస్తూ రాష్ట్రంలోనే అత్యధికంగా క్రీడా విద్యార్థులను తయారు చేసి ఉత్తమ పిడిగా అవార్డు అందుకున్నారన్నారు. ఇలాంటి ప్రతిభ చూపినందుకు ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## పేస్‌లో జాబ్ యచీవర్స్ డే




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఘనంగా జాబ్ యచీవర్స్ డే జరిగింది. ఈ కార్యక్రమంలో గోద్రేజ్ కన్స్యూమర్‌కి ఐదు మంది, జ్యోతి గ్రానైట్స్ 12 మంది, హెచ్ మ్యాన్డో 10మంది, కెవైబి మోటార్స్ 30 మంది, గుమ్మడి కన్‌స్ట్రక్షన్స్‌కి ముగ్గురు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఒంగోలులోని భగీరథ కెమికల్స్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు కోర్ కంపెనీలకి ఎన్నికవ్వడం చాల సంతోషమన్నారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పాలిటెన్నిక్ కోర్సుని ఎన్నుకొని జాబ్ సంపా దించడం గర్వించదగ్గ విషయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.కోటిరెడ్డి మాట్లాడుతూ జాబ్‌కి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆఫర్ లెటర్స్‌ను విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో బిటెక్ టిపిఓ కె.రూప, పాలిటెక్నిక్ టిపిఓ డి.వర్మ పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖా గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరంలో మొత్తం 12 మంది పాల్గొన్నారు. కథలు, కథనాలు, విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయంలో కొత్త పుస్తకాల పండుగ చిల్డ్రన్ పుస్తకాలు చదవడం కొరకు చందమామ కథలు చదివి నేర్చుకొని ఆనందిం చడం కోసం అనేకమైన పుస్తకాలతో గ్రంథాలయం నిండియున్నది. గ్రామస్థులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపాలని గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధన రాజు కోరారు.

# ఆంధ్రకేసరి మనుమడు టంగుటూరి గోపాలకృష్ణ అస్తమయం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్ర కేసరి, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు టంగుటూరి గోపాల కృష్ణ (59) ఆదివారం అర్ధరాత్రి అనారోగ్యంతో హైదారాబాద్‌లో మరణించారు. ఆకస్మికంగా స్వల్ప అస్వస్థతకు గురైన గోపాల కృష్ణను హుటాహుటిన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. అయినా ఫలితం లేకపోయింది. గోపాల కృష్ణ అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో ముగిసాయి.

టంగుటూరి ప్రకాశం పంతులు రెండవ కుమారుడైన హనుమంతరావు.. అన్నపూర్ణాదేవి దంప తుల పుణ్య గర్భాన టంగుటూరి గోపాల కృష్ణ ఒంగోలులో జన్మించారు. ఒంగోలులో కమర్షియల్ టాక్స్ విభాగంలో 1993 లో ఉద్యోగంలో చేరిన గోపాల కృష్ణ 2016 డిసెంబర్ 31 న రికార్డు అసిస్టెంట్ గా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ప్రకాశం జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల వారసుల సంఘం పక్షాన జరిగే కార్యక్రమాలతో పాటు ప్రకాశం పంతులు జయంతి, వర్ధంతి, ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం స్వాతంత్ర్య దినోత్సవం, గణ తంత్ర దినోత్సవం వంటి కార్యక్రమాలలో టంగుటూరి గోపాల కృష్ణ పాల్గొనే వారు. జిల్లా కలెక్టర్..ఇతర ముఖ్య అతిథుల చేతుల మీదుగా గోపాల కృష్ణ పలు సన్మానాలు అందుకున్నారు. టంగుటూరి గోపాల కృష్ణ భార్య విజయ లలిత. గోపాల కృష్ణ దంపతులకు సాయిక్రాంత్.

ప్రకాష్ అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. గతంలో నరసరావుపేటలో జరిగిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం విగ్రహావిష్కరణ కార్యక్రమంతో పాటు పలు సంస్థల కార్యక్రమాలలో గోపాల కృష్ణ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి టంగుటూరి గోపాల కృష్ణను గతంలో ఘనంగా సన్మానించారు.

అందరితో కలుపుగోలుతనంతో వ్యవహరిం చడం గోపాల కృష్ణ నైజం, మంచికి మరో పేరుగా పేరొందిన టంగుటూరి గోపాల కృష్ణ మరణం పట్ల పలు సాహిత్య సాంస్కృతిక కళా సేవా సంస్థల నిర్వాహకులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. టంగుటూరి గోపాల కృష్ణ కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియచెప్పారు.

### టంగుటూరి గోపాలకృష్ణ మృతి పట్ల మాగుంట సంతాపం

మాజీ ముఖ్యమంత్రి కీ.శే. ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మనుమడు, టంగుటూరి గోపాలకృష్ణ ఆకస్మిక మృతిపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచితనానికి ఆయన నిలువెత్తు దర్పణం, ఆయన లేకపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వన్యప్రాణాలను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ హెచ్చరించారు. రాళ్లపల్లి, పందువ నాగులవరం, జళ్ళపాలెం, వెదుళ్లచెరువు, మోటుపల్లి గ్రామాలను సోమవారం సందర్శించారు. గతంలో వేటాడిన వేటగాళ్ల, గ్రామస్తులకు వన్యప్రాణుల సంరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించారు. అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలను అమర్చడం నేరమన్నారు. వేటగాళ్లపై నిఘా ఉంచామని తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అన్నారు. అదేవిధంగా అడవిలో చెట్లు నరికి తరలించిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## నారాయణస్వామి దేవస్థానం ఆదాయం రూ.1,88,242లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమిట్ట పాలెం నారాయ ణస్వామి దేవ స్థానం ఆదివారం ఆదాయం 1,88,242 రూపాయలు వచ్చిన ట్లు దేవస్థానం ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. వీటిలో పూజా టికెట్లు విక్ర యం ద్వారా రూ.1,02,150లు, లడ్డు ప్రసాదాలు అమ్మకం ద్వారా రూ.37,260లు, శాశ్వత అన్నదాన పథకానికి రూ.48,832లు వచ్చినట్లు ఇఓ నరసింహ బాబు తెలిపారు.

## మహర్షి ఆశ్రమ గోశాలలో ప్రత్యేక పూజలు



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: దరివాద కొత్తపాలెం మహర్షి ఆశ్రమ గోశాలలో సంకష్ట చతుర్థి సోమవారం పునస్కరించుకొని బి.బాబు నాగేంద్ర ఆధ్వర్యంలో గండభేరుండ లక్ష్మీ నరసింహ హెూమం నిర్వహించారు. అనంతరం మానసా దేవికి విశిష్ట పూజ కార్యక్రమం ,అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ నారాయణ భట్టు, మామిడి.పద్మావతి, బుర్లే భాగ్యలక్ష్మి, కొమ్మినేని పద్మజ, శ్రీనివాసరావు, సరిత,శ్రీరామ పారాయణ సేవాతే సభ్యులు వంశీ అవధాని అంజనీ కుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

## హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు

**- పంగులూరు ఎస్సై కేకే తిరుపతిరావు**



పంగులూరు, మేజర్‌న్యూస్: ఎన్నికల కోడ్ పూర్తయ్యే వరకు ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని పంగులూరు ఎస్ఐ కేకే తిరుపతిరావు తెలిపారు. సోమవారం రాత్రి పంగు లూరు సెంటర్లో ప్రజలతో మాట్లాడుతూ ఎన్నికల కౌం టింగ్ రోజు ఎవరైనా ర్యాలీలు, బాణాసంచా కాల్చటం వంటివి నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుం దని వీటిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన మైన చర్య లతో పాటు, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఎస్ఐ హెచ్చ రించారు. ఎన్నికల కోడ్ పూర్తి అయ్యే వరకు ప్రశాం తమై న వాతావరణాన్ని కల్పించాల్సిందిగా ప్రజలను కోరారు.

# ప్రకృతి వ్యవసాయంపై సమావేశం



వేటపాలెం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయం సెర్ప్ కన్వెర్జెన్స్ మండలంలోని వెలుగు ఆఫీస్‌లో సమావేశం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితిలో ఎంతో అవసరం. ఖరీఫ్ సీజన్‌కి ముందు నవధాన్యాలు (పీఎండిఎస్) వేసుకోవడం వలన భూమి సారవంతం అవుతుందని అందువలన రైతులతో పీఎండిఎస్ వేయించాలని ఏపీసీఎన్ఎహ్ అడిషనల్ డీపీఎం మోహన్ తెలిపారు. డిఆర్డి ఏ లివల్ హుడ్ డీపీఎం లక్ష్మణచారి ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యత గురించి వివరించారు. మండల ఏపీఎం గ్రామ సంఘ సమావేశాలలో ఏపీసీఎన్ ఎహ్ క్యాడర్ పాల్గొని ప్రకృతి వ్యవసాయం గురించి సభ్యులకు వివరించాలని తెలిపారు. మండల ఏఓ కాశీ విశ్వనాథ్ పచ్చిరొట్ట ఎరువులతో పాటు పీఎండిఎస్ కిట్‌లోని నవధాన్యాలు రైతులతో వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు ప్రమీల, వెంకటస్వామి, కవిత, డీపీఎంయూ నుండి ఎన్ఎఫ్ఏ వరదానం, చీరాల డివిజన్ ఎంటీ భారతి, మండలంలోని ఏపీసీఎఫ్ఎస్ క్యాడర్ అందరూ హాజరవడం జరిగింది.

# సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా



కంభం, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో మార్కాపురం డీఎస్పీ బాలసుందర రావు పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్ని కల ఓట్ల లెక్కింపు సందర్భంగా కట్టు దిట్టంగా వ్యవహరిస్తున్నామని ఇప్పటికే గ్రామాలలో ఎటువంటి అవాంఛనీ యమైన సంఘటనలు చోటు చేసుకో కుండా ఎస్పీ ఆదేశాలతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అలానే అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కార్డెన్ సెర్చ్‌లు నిర్వహి స్తున్నామని సోషల్ మీడియాపై నిఘా ఉంచామని రెచ్చగొట్టే వారిని ఉపేక్షిం చబోమన్న డిఎస్పీ బాలసుందర రావు ఎన్నికల ఫలితాలు ఏ విధంగా ఉన్న ప్రజలు శాంతియుతంగా వ్యవహరిం చాలని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అల్ల ర్లు చేసేందుకు ప్రయత్నిస్తే అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కంభం సీఐ రామకోట య్య, ఎస్సై పులి రాజేష్ పాల్గొన్నారు.

## మాజీ సైనికులకు ఎల్లప్పుడు అండగా అసోసియేషన్ : తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం నందిరాజు తోట గ్రామ వాస్తవ్యులు సీనియర్ మాజీ సైనికులు మేకా ఏడుకొండల రావు ఇటీవల అనారోగ్యానికి గురై కాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని గుంటూరు లలితా హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనను, గుండె సంబ ంధిత వ్యాధితో చికిత్స పొంది నంది రాజు తోట గ్రామంలోనే ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మాజీ సైనికు డు సిహెచ్ వి కృష్ణారావు సతీమణి నీ పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటున్న బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబ శివరావు. ఎంపిటీసీ తాండ్ర మాట్లాడు తూ మాజీ సైనికులకు గాని లేక కుటుంబ సభ్యులకు గాని ఎలాంటి అవసరమున్న వెంటనే మాజీ సైనికుల అసోసియేషన్ కి తెలియజేయాలని, అసోసియేషన్ సమస్యలు ఉన్న మాజీ సైనికులకు అన్ని విధాల అండదం డలుగా ఉంటుంది అని తెలియజేసి మాజీ సైనికులకు భరోసా ఇచ్చారు. కార్యక్ర మంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషారెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ కోశాధికారి షేక్ అల్లావుద్దీన్, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, రుక్మదరావు, డి వెంకటేశ్వర్లు, ఈవూరి చంద్రమోహన్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# వీడియోగ్రాఫర్లకు బిల్లుల చెల్లించాలని వినతి పత్రం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ 2024 అసెంబ్లీ ఎన్నికల విధులకు వీడియో చిత్రీకరించడానికి మమ్ములను పిలిచి విధులు నిర్వహించవలసిందిగా కోరారు. గత 56 రోజులు మేము కష్టపడి వీడియో చిత్రీకరణ నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించిన వేతనం మాకు చెల్లించమని కోరగా జాప్యం చేయడంతో పాటు మాకు సాధారణ కాల వేతనం 2100 ఇస్తామని కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయి. కానీ ఇక్కడ ఆఫీసు వాళ్ళు మూడు షిఫ్ట్ ప్రకారం మీకు ఇస్తామని చెప్పారని రోజుకు 1000 రూపాయలు లాగా పెంచామని చెప్పారు. మేము ఉద్యోగస్తులం కాదు మాకు ఈ వృత్తి మీదే జీవనాధారంగా ఎంచుకొని ఉన్నాము. ఎన్నికల విధుల్లో మాకు ట్రావెలింగ్ ఖర్చులు, భోజన ఖర్చులు మా సొంత డబ్బులు వెచ్చించి సీజన్‌లో పెళ్లి ప్రోగ్రాములు కూడా వదులుకొని ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొని ఎక్కడ ఏ విఘతలు జరగకుండా చూసే పనిని మాకు అప్పగించారు 56 రోజులు మేము చేసిన పనికి వేతనమ్మాకు ఇవ్వమని అడగక ఇంకా రాలేదని రోజు అలానే చెప్పుకుంటూ కాలం వెళ్ళబుచ్చారు. ఎన్నికలు కూడా అయిపోయాయి ఇప్పటికైనా మా ఇబ్బందిని గుర్తించమని ప్రతిరోజు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మా మీద చిన్న చూపు చూస్తూ కాలయాపన చేస్తున్నారు. ఇప్పటికైనా మాకు తగిన న్యాయం చేసి మాకు రావాల్సిన పైకము కలెక్టర్ ఆర్డర్ ప్రకారం షిఫ్ట్ వారి విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు 2100 రూపాయలు, రోజు వారి విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు 3000 రూపాయలు చొప్పున చెల్లించాలని డిప్యూటీ తాసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించడం చేశాము. వారు తగిన న్యాయం చేస్తామని చెప్పారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నది పరివాహక ప్రాంతాల నుండి ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తహసీల్దార్ తెలిపారు. మండలంలోని గుండ్లమ్మా, చిలకలేరు వాగు నది పరివాహక ప్రాంతాల నుండి ఇసుకను తరలిస్తున్నారని తమకు సమాచారం అందినట్లు అధికారులు తెలిపారు. సుప్రీం కోర్టు తవ్వకాలను నిలిపివేసిందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని పోలవరం, చంద్రగిరి, తమ్ములూరు, వేములబండ, చింతలపూడి, మారెళ్ల, కంభంపాడు గ్రామాల వద్ద రాత్రి పూట వి.ఆర్.ఓలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

## మల్లవరం కొలుపుల్లో ముక్కు నరసారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్నమల్లవరం గ్రామంలో వెలసిన నాగారపమ్మ తల్లి కొలుపులు గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మూడు రోజులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి కూటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తండ్రి ముక్కు నర్సారెడ్డి పాల్గొని నాగారపమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో నిత్యం వెలుగులో ఉండాలని తల్లిని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కనిగిరి నియోజకవర్గం రైతు సంఘం ఉపాధ్యక్షులు గాయం రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, దేవి రెడ్డి రాజారామిరెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాగంపల్లి సుబ్బారెడ్డి, కూటాగుండ్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పిల్లవాడి ఆచూకీ కొరకు పెదకాకాని పోలీస్ స్టేషన్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ పిల్లవాడి పేరు తురక మణి ఖంట తండ్రి భాస్కర్, 11 వయసు, రైల్వేస్టేషన్ వెనుక, బాపట్ల అని తెలియపరచి బాపట్ల లో ఉదయం 10. 00. గంటలకు ట్రైన్ ఎక్కి పేదవడ్లపూడి చేరుకొని లిఫ్ట్ అడిగి పెదకాకాని లో తిరుగు చుండగా చుట్టుప్ర క్కవారు పోలీస్ స్టేషన్ లో అప్పజెప్ప డము జరిగినది. ఎక్కడైనా మిస్సింగ్ కేసు కానీ రిపోర్ట్ వచ్చినచో పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు సంప్రది ంచమని కోరారు ఎస్సై నాగేంద్ర - 8688831371

## 28న డా.బీఆర్.అంబేద్కర్ గురుకులంలో కౌన్సిలింగ్

దర్శి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో మిగిలిపోయిన సీట్లల్లో ఎస్సి విద్యార్థులకు నేరుగా ప్రవేశం కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.మాధవరావు తెలిపారు. అందుకోసం ఈనెల 28న దర్శిలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో గతంలో ప్రవేశ పరీక్ష రాసి సీటు రాని వా రు, పరీక్షకు హాజరు కాని వారు కూడా తగిన ఆధారా లతో కౌన్సిలింగ్‌కు హాజరు కావచ్చునని ఆయన తెలిపా రు. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్.మాధవరావు కోరారు.

## నేడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు





సి.యస్.పురం, మేజర్‌న్యూస్: విశ్వవిఖ్యాత నటసా ర్వభౌముడు తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీము ఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను మంగళవారం ఉదయం స్థానిక మండల టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటే శ్వర్లు(వెంగయ్య), ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివా సులు ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా మాట్లాడు తూ మంగళవారం ఉదయం 10గంటలకు కేక్ కటింగ్, ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కావున మండ లంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు అను బంధ సంఘాల నాయకులు గ్రామకమిటీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఒంగోలు అసెంబ్లీ 6 మొత్తం సర్వీస్ ఓట్లు చేరాయి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆర్డీవో ఆఫీస్ నం దు ఒంగోలు నియోజకవర్గం ఆర్వో జివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వచ్చిన 3 సర్వీస్ ఓట్లను పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లెక్కించి బాక్స్‌లో భద్రపరచడం జరిగింది. ఒంగోలు అసెంబ్లీకి మొత్తం 143 సర్వీస్ ఓట్లు ఉన్నాయి, అందుకు గాను 27 తేది సోమవారంకి మొత్తం 6 మాత్రమే సర్వీస్ ఓట్లు వచ్చాయి వీటిని పోలీస్ సెక్యూరిటీ అధీనం సీలు వేసి భద్రపరిచారు. ఈ ప్రక్రియ జూన్ 4 తేది ఉదయం 8 వరకు రోజు వారిగా వచ్చిన సర్వీస్ ఓట్లను భద్రపా రుస్తారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం తాసిల్దార్ పసుపు లేటి హేమంత్, ఏఓ చిన్ని కృష్ణ, వైసీపీ నుండి దామరాజు క్రాంతికుమార్, జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ రీప్రజెంటీటివ్, కాంగ్రెస్ రసూల్, టీడీపీ అనిల్, బీజేపీ గుర్రం సత్యం, బిఎస్పీ యర్రయ్య పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేడ్కర్ వర్ధంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని అంబేడ్కర్ భవనంలో దళిత సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రామాబాయి అంబేడ్కర్ వర్ధంతి కార్యక్రమం యంయస్‌పియస్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన మాదిగ అధ్యక్షతన జరిగినది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జీవితాన్ని ప్రకాశవంతం చేసి, కష్టకాలంలో వారికి అండగా నిలిచి ,అడుగడుగునా వారికి ప్రోత్సాహాన్ని అందించి, సుఖ, దు:ఖంల్లో పాలుపంచుకొని, నిరంతరం శ్రమించి ప్రపంచ ప్రథమ మేధావి గా రూపాంతరం చెంద డానికి, తద్వారా మన హక్కులను కాపాడ డానికి,ప్రపంచంలోనే అత్యున్నత మైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందిచుటలో తన బిడ్డలతో పాటు తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహా సాధ్వి రమాబాయి అంబేడ్కర్ అని అన్నారు. ఆమె శ్రమ, త్యాగం వెలకట్ట లేనిదని అన్నారు. ఆమె త్యాగాలను ప్రతి స్త్రీ ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో తమ వంతు భాగ స్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ చవల సురేష్, దళిత సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్కెపోగు వెంకటరావు, దళిత ఉద్యోగ సంఘాల నాయకులు చిదితోటి సుధీర్, దళిత సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పట్రా బంగారం, వేమా ఎల్లయ్య ట్రస్టు చైర్మన్ వేమా శ్రీనివాసరావు, దళిత సంఘాల నాయకులు సురేష్, పైనం నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ముందుగా రమాబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పాత కక్షలు నేపథ్యంతో దాడి, వ్యక్తి మృతి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: పాత కక్షలు నేపథ్యంలో ఒకరిపై దాడి చేయడంతో మనస్థాపానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని బింగినపల్లి పంచాయతీ పెదనపాలెం గ్రామానికి చెందిన కోమట్ల సుధాకర్ (45) అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పెదన బోయిన గోపి, ద్వారం నారాయణ, ద్వారం శివమణి అనే ముగ్గురు వ్యక్తులు గ్రామంలోని ఉప్పు కొటార్ల వద్ద దాడి చేసి గాయపరిచారు. తీవ్ర మనస్థాపానికి గురైన సుధాకర్ పట్టణ పరిధిలోని సోమరాజు పల్లి రైల్వే గేట్ వద్ద రైలు కింద పడి మృతి చెందాడు. అపరమొత్తమైన రైల్వే గేట్ సిబ్బంది రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఒంగోలు రైల్వే ఆసుపత్రికి తరలించారు. సమా చారం అందుకున్న కుటుంబ సభ్యులు సోమవారం రైల్వే అధికారులను సంప్రదించగా మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. పాత కక్షల దాడుల నేపథ్యంలో సుధాకర్ మృతి చెందడంతో దాడికి కారకులైన వారిని పోలీసులు అదుపు లోనికి తీసుకుని విచా రణ చేపట్టారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకో కుండా సింగరా యకొండ ఎస్సై శ్రీరా మ్ గ్రామంలో పోలీస్ సిబ్బందితో పికెటింగ్ నిర్వహించారు.

# వైభవంగా కోదండ సీతారాముల వసంత, వనమహోత్సవం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట గ్రామ ంలో శ్రీకోదండ సీతారామ దేవస్థానం వార్షికోత్సవం సంద ర్భంగా ఆదివారం రాత్రి స్వామివార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉత్సవమూర్తుల విగ్రహాలకు వసంతోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో స్వామివార్లకు పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం అలంకరణచేసి దేవస్థానం అర్చకులు పి.రామ్మూర్తిశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు వసంతోత్సవం నిర్వహించి తదు పరి వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భ ంగా భక్తులు పొంగళ్ళు పెట్టుకుని స్వామివార్లకు నైవే ద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం రావ ణాసురుని తయారు చేసి లంకా దహనం కార్యక్రమం నిర్వ హించారు. భక్తులకు కటకం వెంకటసత్యనారాయణ, ధన లక్ష్మి దంపతులు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎండ్లూరి చిట్టిబాబు జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రకాశం జిల్లా ఛైర్మన్ ఎండ్లూరి చిట్టిబాబు జన్మదిన వేడు కలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. ఒంగోలులోని బిసీ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగుల మధ్య బర్తడే కేక్ కట్ చేశారు. ఏపిజీఈఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిట్టిబాబుకు ఉద్యో గ సంఘ నాయకులు, అధికారులు, ఉద్యోగులు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కొలకలూరి ప్రభాకర్, హరి, షాలేము రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# 13వ రోజు వేసవి విజ్ఞాన శిబిరం



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని బంగ్లా రోడ్డు నందుగల శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం 13వ రోజు సోమవారం జరిగింది. కార్యక్రమంలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్ర మమునకు ఫ్యాకల్టీస్ గా సాయి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరు రాజు, డ్రాయింగ్ మాస్టర్ కత్తి బాల కోటేశ్వరరావు విద్యార్థులకు శిక్షణ కల్పించారు. ఈనెల 15వ తేదీన ప్రారం భమైన శిబిరం కార్యక్రమాలు జూన్ 7వ తారీకు వరకు కొనసాగుతాయని ఈ అవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలని గ్రంథపాలకుడు సుగుణారావు తెలిపారు.అనంతరం డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## నేడు ఎన్టీఆర్ 101 జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను ఒంగోలులోని పాఈనర్ట కార్యాలయంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో గుంటూరు రోడ్డులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు కార్యాలయం నుండి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే వారందరూ పసుపు వస్త్రాలు ధరించి రావాలని సూచించారు.

**అద్దంకి నియోజకవర్గంలో...**

అద్దంకి మేజర్ న్యూస్. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 101 జయంతోత్సవ వేడుకలు అద్దంకి నియోజకవర్గంలోని అద్దంకి పట్టణ మరియు ఆయా మండల కేంద్రా ల్లో మంగళవారం నిర్వహించవల చింది గా పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకట న ద్వారా తెలిపారు.కార్యక్రమాలకు సంబ ంధించిన ఫోటోలను 88869 00009, 9866807964 నంబర్లకు వాట్సాప్ చేయవలసిందిగా తెలియజేశారు.

## నేడు ఎన్.టి.ఆర్ జయంతి వేడుకలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలం లోని 28న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నటసార్వ భౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహిం చనున్నట్ల మందల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను తెలిపారు. సందర్భంగా ఉదయం 10 గంటలకు ముండ్లమూరు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు జయం తి వేడుకలు జరుగుతా యనిని తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయాలన్నారు.

# నేడు ఎన్టీఆర్ జయంతి

## శత పురుషుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి: పువ్వాడి వెంకటేశ్వర్లు పిలుపు



పామూరు, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని శేషమహల్ కాంప్లెక్స్‌లోని టిడిపి కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటలకు కేక్ కటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలన్నారు.









# ఓట్లు లెక్కింపు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపునకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. సార్వత్రిక ఓటింగ్ ప్రక్రియ ముగింపు దశకు చేరుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన ఢిల్లీ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ ఇందులో పాల్గొన్నారు. ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన తీరు, ఎన్నికలు సజావుగా జరిగేలా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా చేపట్టిన చర్యలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కౌంటింగ్ నిర్వహణకు కూడా ఇదే విధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ఎన్నికల ప్రక్రియ మొత్తం విజయవంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

# రూ.87కోట్ల నికర లాభాలతో దివిశాఖ పట్నం కో-పరేటివ్ బ్యాంక్

## నాలుగు వేల కోట్ల డిపాజిట్లతో ముందంజ
## ఘనంగా ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఒంగోలు బ్రాంచ్ సభ్యుల మహాసభ






ఒంగోలు, మేజర్‌న్యూస్ : రూ.87కోట్ల లాభాలతో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని బ్యాంకు డైరెక్టర్ జె.వి సత్యనారాయణ పేర్కొన్నారు. ఒంగోలులోని వేమూరి కళ్యాణ మండపంలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ఒంగోలు బ్రాంచ్ సభ్యుల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ మహాసభకు బ్యాంకు వైస్ చైర్మన్, సీనియర్ అడ్వకేట్ ముదువర్తి రాఘవరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జేవి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచంలో కరోనా విజృంభించిన తర్వాత కాలంలో బ్యాంకులో మునుగడ ప్రశ్నార్ధకంగా మారింది అన్నారు. కోపరేటివ్ బ్యాంకుల పరిస్థితి దయనీయం మారిందన్నారు. అటువంటి పరిస్థితిలలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ రూ.87కోట్ల నికర లాభాలతో అభివృద్ధి బాటలో దూసుకుపోవటం మంచి పరిణామం అన్నారు. సభ్యుల సహకారంతోనే బ్యాంకు అభివృద్ధిపథంలో పయనిస్తుందన్నారు. సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. 2023 మార్చి 31 నాటికి దేశంలో పనిచేస్తున్న మొత్తం అర్బన్ బ్యాంకుల సంఖ్య 1502కాగా, వాటిలో 50 యొక్క బ్యాంకులు షెడ్యూల్ హెూదా పొందాయన్నారు. నాన్ షెడ్యూల్ అర్బన్ బ్యాంక్ అన్నిట్లోనూ కార్యకలాపాల రీత్య ది విశాఖ పట్నం కోపరేటివ్ బ్యాంక్ అతిపెద్ద అర్బన్ బ్యాంకుగా గుర్తింపు పొందిందన్నారు. బ్యాంకుమేనేజర్ వి.బంగారు బాబు మాట్లాడుతూ 2023-24 ఆర్థికసంవత్సరానికి మొత్తం సభ్యుల సంఖ్య 104866కు చేరింది అన్నారు. షేరు ధనం రూ.352.64 కోట్లకు చేరిందన్నారు. అలాగే డిపాజిట్లు 4148.30 కోట్లకు చేరిందన్నారు. అలాగే రుణాలు రూ 3199.24 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న కాలంలో తమ కష్టమర్లకు మరిన్ని సేవలు అందించేందుకు తగిన ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ హైదరాబాద్ జోనల్ మేనేజర్ పి.ప్రసాద్, డైరెక్టర్లు చిన్నం కోటేశ్వరరావు, వడ్డెళ్ళ సింగయ్య తదితరులు పాల్గొన్నారు

# 30లోపు ఓట్లు లెక్కింపు ఏర్పాట్లు పూర్తి చేయాలి






## రైజ్‌లో స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓట్ల లెక్కింపునకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన ఒంగోలు శివారులోని రైజ్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించారు. ఈ ప్రాంగణంలో ఈ.వి.ఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, ఓట్ల లెక్కింపు కోసం చేస్తున్న కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. ఓట్ల లెక్కింపు కోసం టేబుల్స్, బ్యారీకేడ్లు, కౌంటింగ్ కేంద్రాల వివరాలను తెలిపేలా బ్యానర్ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు ఆయన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 30వ తేదీలోపు కౌంటింగ్ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేస్తే జూన్ రెండో తేదీన ఈ ప్రాంగణంలోనే కౌంటింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ దృష్ట్యా కౌంటింగ్ కేంద్రాల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్ఓ ఆర్. శ్రీలత, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ఏ.ఆర్.ఓ ఝాన్సీలక్ష్మి, మార్కాపురం నియోజకవర్గ ఆర్.ఓ రాహుల్ మీనా, దర్శి ఆర్.ఓ లోకేశ్వరరావు, గిద్దలూరు ఆర్.ఓ నాగజ్యోతి, ఒంగోలు ఆర్.ఓ జి.వి.సుబ్బారెడ్డి, బ్యారికేడ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్.అండ్.బి ఎస్.ఈ దేవానందం, సర్వే శాఖ సహాయ సంచాలకులు కిషోర్, ఇతర అధికారులు ఉన్నారు.

# అంతర్ జిల్లాలలో పోలైన ఓట్లను స్ట్రాంగ్ రూములో భద్రపరిచిన ఎన్నికల సిబ్బంది

కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ ప్రాంతాలలో విధులలో ఉన్న వారికి నియోజకవర్గము ఎన్నికల అధికారులు 692 ఓట్ల పంపించగా 609 ఓట్లు పోల్ అయ్యాయి. వివిధ జిల్లాల నుండి ఎన్నికల అధికారికి అందడం జరిగినది. వీటితో పాటు ఏషియన్సీఎల్ సర్వీస్ ఓట్లు 14 కూడా అందినవి. అదేవిధంగా సర్వీస్ ఓట్లల్లో భాగంగా ఈరోజు ఒక్క ఓటు రిజిస్టర్ పోస్టు ద్వారా అందినవి.ఈ ఓట్లు అన్నిటిని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని రికార్డు గదిలోని స్ట్రాంగ్ రూమునకు చేర్చి భద్రపరచడం జరిగింది. ఈరోజు పోలైన సర్వీస్ ఓటు ఒకటితో కలుపుకొని ఇప్పటికీ 32ఓట్లు నమోదయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.నియోజకవర్గంలో నమోదైన 66 సర్వీస్ ఓట్లు గాను ఇప్పటికీ 32 మాత్రమే అందినవి జూన్ 4వ తారీఖు ఉదయం 8 గంటలలోపు అందిన ఓట్లు అన్నిటిని పరిగణలోకి తీసుకొని లెక్కించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు జి శ్రీ చరణ్, డిప్యూటీ తహసిల్దారు ప్రసాదు, వైసిపి ఎలక్షన్ చీఫ్ ఏజెంట్ ముప్పవరపు కిషోర్, టిడిపి ఎలక్షన్ ఏజెంటు ముచ్చు శ్రీనివాసులు భద్రతా సిబ్బంది పాల్గొన్నారు.

